# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 50 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | మంగళవారం | 20-5 -2025 | వెల : .రూ. 5.00





# భారత్ ధర్మశాల కాదు

- తక్షణమే భారతదేశాన్ని వీడండి
- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

**న్యూఢిల్లీ, మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు

-మిగతా 2 లో



# తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

- ఉపరితల ఆవర్తన ప్రభావం

**హైదరాబాద్, మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ,

-మిగతా 2 లో



## నల్లమల అభివృద్ధికి

# ప్రత్యేక కృషి


### నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్

**అమ్రాబాద్,మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా '

-మిగతా 2 లో






# రాష్ట్రంలో 77 మంది ఐపీఎస్‌ల బదిలీ

### డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డీఎస్పీలు, ఏసీపీలను బదిలీ చేశారు. అలాగే మరికొంతమందికి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ మేరకు సోమవారం నాడు డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.జగిత్యాల ఎస్డీపీవోగా ఎన్.వెంకటస్వామి, ఇంటెలిజెన్స్ డీఎస్పీగా డి.రఘుచందర్, బాలానగర్ ఏసీపీగా పి.నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా వి.శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా సీహెచ్.

-మిగతా 2 లో



# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు..

### కేరళ, మహారాష్ట్రలో అత్యధికం

**న్యూఢిల్లీ,మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ అధికార గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 257 కేసులు నమోదయ్యాయి. మే 12 నుంచి వారం రోజుల్లో 164 కొత్త కేసులు రికార్డ్ అయ్యాయి. అయితే దేశంలో కోవిడ్-19 పరిస్థితి అదుపులోనే ఉందని కేంద్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. హాంకాంగ్, సింగపూర్‌లో కరోనా కేసులు పెరుగడం భారత్‌పై ప్రభావం చూపుతున్నదని చెప్పారు.కాగా, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కరోనా కేసులు వెలుగుచూశాయి.

-మిగతా 2 లో



# ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా

- ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం

-మిగతా 2 లో



# అఫ్ఘానిస్థాన్‌ను వణికించిన భూకంపం..

### చైనా, మయన్మార్, టిబెట్‌లోనూ

**అఫ్ఘానిస్థాన్ మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తాలిబన్ పాలిత దేశం అఫ్ఘానిస్థాన్ లో భూకంపం సంభవించింది. సోమవారం ఉదయం భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 140 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అయితే, ఈ ప్రకంపనల ధాటికి ప్రాణ, ఆస్తి నష్టంకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా, గత నాలుగు రోజుల్లో

-మిగతా 2 లో

## సబ్సిడీ గ్యాస్ పక్కదారి..

# వ్యాపార అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్లు

### గ్యాస్ ఏజెన్సీలు ఆడిందే ఆట పాడిందే పాట

- ప్రతి వ్యాపారానికి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ సరఫరా
- అంతా సంబంధిత అధికారుల కనుసైగల్లోనే
- ప్రశ్నించిన ప్రతి శాఖకు నెలసరి ముడుపులు
- కంటికి కనిపించని సివిల్ సప్లై, విజిలెన్స్..టాస్క్ ఫోర్స్ అధికారులు

**హైదరాబాద్,మే 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతలలో అక్రమ వ్యాపారస్తులదే హవా కొనసాగుతుంది. ఎలాంటి వ్యాపారమైన సంబంధిత అధికారులకు నెలసరి ముడుపులు అందిస్తే చాలు ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ప్రభుత్వ సంబంధిత అధికారులు కార్యాలయం నుండి కాలు బయట పెట్టే పరిస్థితి కనపడటంలేదు అనే ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఖద్దర్ చోక్కాల మాటున ప్రభుత్వ అనుమతులు పొందిన బడా వ్యాపారస్తులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు అక్రమ వ్యాపారాలకు అండగా

-మిగతా 2 లో



"నీలగిరి ఎక్స్ ప్రెస్" దినపత్రిక ప్రత్యేక కథనం



# భారత్ ధర్మశాల కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో



స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ ప్రక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)


నల్లమల డిక్లరేషన్‌'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు– ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు– ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్ పక్కదారి..

# వ్యాపార అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటూ ప్రభుత్వ ఉద్యోగుల జేబులు నింపుతున్నారు అనే ఆరోపణలు కూడా గట్టిగానే ఉన్నాయి. పేద మధ్యతరగతి ప్రజల నివాసాలకు అందించవలసిన వంటగ్యాస్ సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, రేషన్ బియ్యం ప్రతి చోట, పక్కదారి పడుతూనే ఉన్నాయి. కానీ సంబంధిత అధికారులు తమకేమీ సంబంధం లేనట్లు ప్రేక్షకపాత్రకు మాత్రమే పరిమితం అవుతున్నారు. తనిఖీలు నిర్వహించవలసిన రెవిన్యూ అధికారులు సివిల్ సప్లై అధికారులు, విజిలెన్స్ అధికారులు ,టాస్క్ ఫోర్స్ అధికారులు కార్యాలయం నుండి కాలు బయట పెట్టే పరిస్థితి కనిపించడం లేదు.అదే అదునుగా భావించిన అక్రమ గ్యాస్ దళారులు అడ్డు అదుపు లేకుండానే గృహ నివాసాలకు అందించవలసిన సబ్సిడీ గ్యాస్ డొమెస్టిక్ సిలిండర్లు అడ్డదారిలో హోటల్స్, నూడిల్స్ సెంటర్స్, పానీ పూరీ సెంటర్స్, మినీ గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్స్, వెల్డింగ్ వర్కులకు డొమెస్టిక్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు వివరాలు ఇలా ఉన్నాయి యాదాద్రి భువనగిరి , జనగామ , హైదరాబాద్ , ఉప్పల్ , సంగారెడ్డి , ఖమ్మం , నల్లగొండ తో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న గ్యాస్ ఏజెన్సీలు ప్రైవేటు వాహనాల సహాయంతో డొమెస్టిక్ సిలిండర్లు ప్రతి వ్యాపారానికి అందిస్తున్నారు అంటూ గత నెల రోజులుగా నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక జరిపిన ఇన్వెస్టిగేషన్ లో తేలింది. కాపాడవలసిన అధికారులు కార్యాలయం నుండి కాలు బయట పెట్టే పరిస్థితి కనిపించడం లేదు దానికి ప్రధాన కారణం గ్యాస్ ఏజెన్సీలు ఇచ్చే నెలసరి మామూలే ప్రధాన కారణం అంటూ తేలింది. గ్యాస్ వినియోగించే ప్రతి వ్యాపారంలో డొమెస్టిక్ సిలిండర్లు మాత్రమే కనిపిస్తున్నాయి అంటూ ప్రజలు మండిపడుతున్నారు, హెరిటల్స్, పానీ పూరి, టిఫిన్ సెంటర్ బిర్యానీ



సెంటర్ గ్యాస్ వెల్లర్, మినీ గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ వ్యాపారం ఏదైనా వినియోగించేది డొమెస్టిక్ సిలిండర్ మాత్రమే ఉపయోగిస్తూ బహిరంగంగానే కనిపిస్తున్నారు. గృహ సబ్సిడీ గ్యాస్ అడ్డదారిలో వ్యాపార ముడుపులు ప్రతి నెల అందుకుంటున్న కాపాడే ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యం నెలసరి కారులు సబ్సిడీ గ్యాస్ సంచలనం సృష్టిస్తుంది. తనిఖీలు నిర్వహించవలసిన సివిల్ సప్లై విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ అధికారులు కంటికి కనిపించడం లేదు. దానికి ప్రధాన కారణం ప్రతి శాఖ అధికారులకు ప్రతి నెలలో మొదటి వారంలోనే వారికి భారీగా ముడుపులు అందుతున్నాయి అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి దాంతో అక్రమార్కులకు చెక్ పెట్టే పరిస్థితి కనుమరుగు అవుతుంది. అంటూ ప్రజలు మండిపడుతున్నాడు.

**– కమర్షియల్ సిలిండర్ ఎంత డొమెస్టిక్ సిలిండర్ ఎంత..?**

వ్యాపారస్తులకు కమర్షియల్ సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం కొనసాగించాలి అంటే కమర్షియల్ సిలిండర్ ధర 1,840 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది అదే డొమెస్టిక్ సిలిండర్ కొనుగోలు చేయాలి అంటే ప్రస్తుతం సబ్సిడీ రావడంతో ఎనిమిది వందల డెబ్బై రూపాయలు చెల్లించవలసి ఉంటుంది కాబట్టి తమ ఆదాయం పెరగాలనే ఆశతో ప్రతి హెరిటల్స్ పానీపూరి సెంటర్స్, మినీ గ్యాస్ సిలిండర్ ఫీల్లింగ్ సెంటర్స్ వెల్డింగ్ షాపులు తదితర వ్యాపారస్తులు నిత్యం డొమెస్టిక్ సిలిండర్లు కొనుగోలు చేస్తున్నారు. అదే అదునుగా భావించిన గ్యాస్ ఏజెన్సీ వ్యాపారస్తులు ప్రభుత్వ ఆదాయానికి బారి గండి కొడుతూ అడ్డదారిలో ఒక్కో వ్యాపారానికి ప్రతిరోజు నాలుగు నుండి ఐదు డొమెస్టిక్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు.. ఇలా కొన్ని కోట్ల రూపాయలు అక్రమ వ్యాపారస్తుల చేతుల్లోకి వెళ్తుంది.

**– గృహ నివాసాల నడుమ స్టాక్ పాయింట్లు**

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా గృహ నివాసాల నడుమ గ్యాస్ స్టాక్ పాయింట్లు కనిపిస్తున్నాయి. నిజానికి గ్యాస్ స్టాక్ పాయింట్ మండలానికి లేదా జిల్లాకు , పట్టణానికి ఉండాలి ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండాలంటే గ్యాస్ స్టాక్ పాయింట్ ఓపెన్ ప్లేస్ లో మాత్రమే ఉండవలసి ఉంటుంది కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా గ్యాస్ ఏజెన్సీ స్టాక్ పాయింట్లు కనిపిస్తున్నాయి గ్యాస్ స్టాక్ పాయింట్లు ప్రతి నడి బోడ్డులో గృహనివాసాల నడుమ ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఎక్కడ గ్యాస్ లీక్ అయి ఎప్పుడు గ్రామానికి అగ్నిప్రమాదం జరుగుతుందో అంటూ గజగజ వణుకుతున్నారు. ఓపెన్ ప్లేస్ లో ఉండవలసిన స్టాక్ పాయింట్లు నడిబొడ్డున పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. అంటూ ప్రజలు మండిపడుతున్నారు...

# తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు– పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

# రాష్ట్రంలో 77 మంది ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాంత్ బదిలీ అయ్యారు. మేడ్చల్ ఏసీపీగా సీహెచ్.శంకర్ రెడ్డి, సంతోశ్ నగర్ ఏసీపీగా సుఖ్‌దేవ్ సింగ్, మలక్‌ఫేట ఏసీపీగా సుబ్బారామిరెడ్డి, హుస్నాబాద్ ఏసీపీగా సదానందం, గాంధీనగర్(హైదరాబాద్) ఏసీపీగా ఏ.యాదగిరి బదిలీ అయ్యారు. చిక్కడపల్లి ఏసీపీగా ఉన్న ఎల్.రమేశ్ కుమార్, మేడ్చల్ ఏసీపీగా ఉన్న బి.శ్రీనివాస్ రెడ్డి, సంతోశ్‌నగర్ ఏసీపీ ఎండీ గౌజ్, మలక్‌పేట ఏసీపీ జి.శ్యామ్ సుందర్, హుస్నాబాద్ ఏసీపీ వి.సతీశ్‌ను డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించారు.

## ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు–ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు–ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు..

(మొదటి పేజీ తరువాయి)

గత వారం కేరళలో 69 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 44, తమిళనాడులో 34 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో కరోనాతో ఇద్దరు మరణించినట్లు తెలుస్తున్నది. అయితే అవి కరోనా మరణాలు కాదని డాక్టర్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. అయితే ఇతర అనారోగ్య కారణాలతో వారు మరణించినట్లు వివరించారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 56 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు.

# అఫ్ఘానిస్థాన్‌ను వణికించిన భూకంపం..

(మొదటి పేజీ తరువాయి)

ఆ దేశంలో భూకంపం సంభవించడం ఇది నాలుగో సారి కావడం గమనార్హం. వరుస భూకంపాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.అంతకుముందు అంటే ఆదివారం చైనా లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్లు నేషనల్ షెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 11 గంటలకు ఈ భూకంపం సంభవించినట్లు తెలిపింది. భూగర్భంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. చైనాతోపాటు టిబెట్‌లో కూడా ఆదివారం రెండుసార్లు భూమి కంపించినట్లు ఎన్సీఎస్ తెలిపింది. మొదటి భూకంపం 3.8 తీవ్రతతో మధ్యాహ్నం 1:14 గంటలకు సంభవించగా, సాయంత్రం 5:07 గంటలకు మరోసారి భూమి కంపించింది. దీని తీవ్రత 3.7గా నమోదైందని ఎన్సీఎస్ వెల్లడించింది. మయన్మార్ లోనూ ఆదివారం ఉదయం భూ ప్రకంపనలు నమోదయ్యారు. 3.9 తీవ్రతతో భమి కంపించింది.

## 2025 మే 20, మంగళవారం తెలుగు పంచాంగం



**మాసం - పక్షం**
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
**తిథి**
అష్టమి: మే 20, ఉదయం 5:52 నుండి మే 21, ఉదయం 4:55 వరకు
**నక్షత్రం**
ధనిష్ఠ: మే 19, రాత్రి 7:29 నుండి మే 20, రాత్రి 7:32 వరకు
శతభిషం: మే 20, రాత్రి 7:32 నుండి మే 21, సాయంత్రం 6:58 వరకు
**సూర్యోదయం - సూర్యాస్తమయం**
సూర్యోదయం: ఉదయం 5:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:38
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
చంద్రోదయం: రాత్రి 12:22
చంద్రాస్తమయం: ఉదయం 11:07
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 - 4:58
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 - 12:38
అమృతకాలం: ఉదయం 9:15 - 10:52
**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 3:22 - 4:59
యమగండం: మధ్యాహ్నం 12:13 - 1:50
దుర్ముహూర్తం:
ఉదయం 8:23 - 9:14
మధ్యాహ్నం 12:38 - 1:29
వర్జ్యం: రాత్రి 10:47 - 12:31ర

# మీ సేవలా.. వసుళ్ళ కేంద్రాలా

- ప్రజలను నిలువు దోపిడి చేస్తున్న నిర్వాహకులు
- ఏ చిన్న సర్టిఫికెట్ కు వెళ్లిన వందల్లోనే వసూళ్లు
- 45 రూపాయాల రిసిప్ట్.. వసూలు చేసేది వందల్లో నే
- మండల కేంద్రంలో అయితే దారుణంగా ఉంది
- కనుమరుగుతున్న అధికారులు తనిఖీలు
- మీసేవ కేంద్రాల్లో పేరుకే బోర్డులు.. ఆ నిబంధనలు పాటించని నిర్వాహకులు
- విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యం దారుణంగా వసూలు చేసేందుకు సిద్ధమవుతున్న నిర్వాహకులు
- జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి మీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

**షాద్ నగర్, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రజలకు డిజిటల్ సేవలు అందించేందుకు ప్రభుత్వం మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది.. ఏ చిన్న సర్టిఫికెట్ తీసుకోవాలన్న ఆన్లైన్ ద్వారానే తీసుకోవాలని నిబంధన ప్రభుత్వం పెట్టడంతో ఆ దిశగా ప్రజలు వెళు న్నారు. ఇదే అదునుగా భావిస్తున్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు అందిన కాడికి ప్రజల నుండి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు అడిగిన కాడికి డబ్బులు ఇస్తేనే పనులు త్వరగా పూర్తి చేస్తారు.. లేదంటే రోజుల తరబడి కేంద్రాల చుట్టూ తిప్పించు కుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కులం, ఆదాయం, జనన, మరణ, ఆధార్, పాన్ కార్డు వంటి అనేక ధ్రువీకరణ సర్టిఫికెట్ల కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటే నిర్వాహకులు కేవలం 45 రూపాయల రిసిప్ట్ ఇస్తారు.. కానీ ప్రజల నుండి 150 నుండి 350 వరకు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. సర్టిఫికెట్లు ఏవైనా తప్పులు దొర్లితే వాటిని సరి చేసేందుకు గాను 500 నుండి 1000 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇక విద్యా సంవత్సరం వచ్చే నెలలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాల కోసం మరింత ఎక్కువగా వసూళు చేయాలనే లక్ష్యంతోనే నిర్వాకులు ఉన్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మీసేవ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా అందిన కాడికి దోచుకుంటుంటే పట్టించుకునే నాధులే లేకుండా పోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతోనే మీసేవ నిర్వాహకులు రెచ్చిపోతున్నారని, ప్రజలను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని అంటున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, కొత్తూరు, నందిగామ, కేశంపేట, ఫరూక్ నగర్, కొందుర్గు, జిల్లేడు చౌదరిగుడా మండలాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఒక సిండికేటుగా ఏర్పడి ప్రజల నుండి మూడింతలు డబ్బులు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. కొత్తగా ఏర్పడిన నందిగామ, జిల్లేడు చౌదరిగుడా మండల కేంద్రాల్లో అయితే మరీ దారుణంగా వసూళ్లు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి మీసేవ కేంద్రాలలో తనిఖీలు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఎక్కడికక్కడ మండల కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## బౌద్ధపంచశీల జెండా ఆవిష్కరించిన మహోత్సవం చర్మకార ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొత్తూరి రమేష్...



**కరీంనగర్, మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మండలం చొప్పదండి, మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో ని లేదర్ పార్క్ లో బుద్ధ పూర్ణిమ ముగింపు వారోత్సవలను పురస్కరించుకొని నేడు బుద్ధ పంచశీల జెండా ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (లిడ్క్యాప్) నిరుద్యోగ యువతకు చెప్పుల తయారీలో శిక్షణ సైతం ఇచ్చింది. శిక్షణ తీసుకున్న వాళ్లు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా ఉన్నారు. 2003 నుంచే లెదర్ పార్కుల ఏర్పాటుకు బీజం పడినా నేటికీ ఉత్పత్తి ప్రారంభం కాకపోవడంతో వేలాది మంది నిరుద్యోగ దళితులు ఎదురుచూస్తున్నారు. పార్కుల కోసం కేటాయించిన భూములు ఏళ్లుగా ఖాళీగా ఉండటంతో కబ్జాకు గురవుతున్నాయిమరియు చర్మకార ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొత్తూరి రమేష్ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భీమ్ ఆర్మీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రయ్య , జిల్లా అధ్యక్షులు లింగంపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులు సంకూరి రమేష్, బండా శంకర్,మండల నాయకులు నేరుమట్ల మహేందర్,లంక శేఖర్, రామగిరి చందర్, ఆరేల్లి రాజేష్,పోచయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి సుంకె హరికృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్





**లింగాల,మే 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ మండల, పరిధిలోని మాచారం గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బహిరంగ సభకు,హాజరవుతున్న సందర్భంగా, కాన్వాయ్ ని, అడ్డుకోకుండా ముందస్తుగా, లింగాల బిజెపి మండల అధ్యక్షుడు, గువ్వాని నవీన్, ఉలన్ మహేష్, కంచర్ల కిషోర్, మసనా రవీందర్, పసునూరి విష్ణు, తదితరులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

# బస్ స్టాప్ సమస్యకు పరిష్కారం దొరికేనా









**మనోహరబాద్, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరబాద్ మండల కేంద్రంగా ఏర్పాటు అయ్యి దాదాపుగా 8 సంవత్సరాలు అవుతుంది. కానీ సమస్యల పరిష్కారం మాత్రం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ఎక్స్ప్రెస్ మరియు మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులు ఆగడం లేదు. మనోహరబాద్ గ్రామం జిల్లా కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరం ఉన్నా హైదరాబాద్ కి మాత్రం దగ్గరలోనే ఉంటుంది. రోజు ఇక్కడి నుండి వందలాది మంది బస్సులో ప్రయాణిస్తుంటారు. ముఖ్యంగా విద్యార్థులు రోజు బస్సులో వెళ్ళి రావాల్సి ఉంటుంది. అలాంటిది మనోహరాబాద్ లో స్టాప్ లేకపోవడం చాలా దురదృష్టకరం. ఎక్స్ప్రెస్ , మెట్రో స్టాప్ కాకుండా కనీసం ఆర్డినరీ స్టాప్ అయిన ఉందా అంటే అది కూడా లేని పరిస్థితి. ఆర్డినరీ బస్సులో కేవలం రిక్వెస్ట్ స్టాప్ మాత్రమే ఉంది. అంటే మనోహరాబాద్ గ్రామం పేరు టికెట్ రావడం లేదు. మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రి మరియు ప్రభుత్వ పాఠశాలల సిబ్బంది దూరప్రాంతాల నుండి ఇక్కడికి వస్తారు. వారు బస్సులు ఆపకపోవడంతో దగ్గర్లో ఉన్న దండుపల్లి గ్రామం లేదా రామాయిపల్లి గ్రామం దగ్గర దిగి రావాల్సి వస్తుంది. విద్యార్థుల పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఈ విషయంపై అనేక సార్లు గ్రామ యువకులు ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది. కొందరు విద్యార్థులు బస్సులో వెళ్లడానికి ఇబ్బందులు పడుతూ ఆటోలకి వెళ్ళాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారూ. విద్యార్థుల సమస్యలు పట్టించుకొని ప్రభుత్వం మాకు ఆర్డినరీ బస్ స్టాప్ నీ మెయిన్ స్టాప్ గా చేసి అదే విధంగా మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ బస్సులకు కూడా మెయిన్ స్టాప్ చేయాలని కోరుతున్నారు.



మా గ్రామంలో స్టాప్ లేక చాలా ఇబ్బంది అవుతుంది. మేము టికెట్ తీసుకున్న టికెట్ పైన మాత్రం మా గ్రామం పేరు కాకుండా రామాయిపల్లి లేదా దండుపల్లి అని వస్తుంది. నాయకులకు మరియు అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా లాభం లేకుండా పోయింది. మా సమస్యలు తీర్చమని ఎంత చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదు.

**– పోలీస్ వెంకట్ రెడ్డి, గ్రామ యువకులు మనోహరబాద్**



నేను మరియు నా తోటి సిబ్బంది రోజు సిటీ నుండి మనోహరాబాద్ ప్రాథమిక ఆస్పత్రి కి బస్సులోనే వస్తాం. మనోహరాబాద్ లో స్టాప్ లేదు బస్ అపము అని కండక్టర్ లు చెప్తారు. మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులు మాత్రం దండుపల్లి గ్రామం వద్దనే ఆపుతారు. మాకు అక్కడి నుండి నడిచి రావడానికి చాలా ఇబ్బంది అవుతుంది. సమయానికి ఆసుపత్రికి కూడా రాలేకపోతున్నాం.

**– వినోద , ప్రాథమిక ఆస్పత్రి ఉద్యోగులు**

# కొండారెడ్డిపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు

### పాల్గొన్న మంత్రివర్గ సహచరులు,ఎమ్మెల్యేలు

**కొండారెడ్డిపల్లి, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి హారతులు ఇచ్చారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించానని సీఎం తెలిపారు. గ్రామ ప్రజలతో కొద్దిసేపు మమేకమయ్యారు. ఆలయంలో ఏర్పాట్లన్నీ పర్యవేక్షించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులూ, ప్రజాప్రతినిధులూ పెద్దఎత్తున హాజరయ్యారు. సభాపతి ప్రసాద్ కుమార్, ఉప



ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుద్ రెడ్డి, రాజేష్ రెడ్డి, వాకేటి శ్రీహరి,



యెన్నం శ్రీనివాసరెడ్డి, బాలు నాయక్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ పూజా కార్యక్రమానికి హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# ఐక్యతను చాటి చెప్పే హిందూ ఏక్తాయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు, ప్రాధాన్యత ..






**– హిందు ఏక్తా యాత్రను విజయవంతం చేయండి...**

**కరీంనగర్, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందువుల సంఘటితశక్తి చాటి చెప్పేల నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. ఈనెల 22 కరీంనగర్లో జరిగే హిందూ ఏక్తా యాత్ర ప్రోగ్రాంకు సంబంధించి ఆదివారం రోజున బిజెపి శంకరపట్నం అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా ఏక్తా యాత్ర ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున హిందువుల సంఘటితశక్తి , స్వాభిమానాన్ని చాటేందుకు కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్లో సాంప్రదాయంగా , వైభవంగా హిందూ ఏక్తా యాత్రను బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, . కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరుకావాలని కోరారు. శంకరపట్నం మండలం బిజెపి శ్రేణులందరూ హిందూ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి తగిన కృషి చేయాలన్నారు. అనంతరం బిజెపి శ్రేణులు హిందూ ఏక్తా పోస్టర్లను , స్టిక్కర్లను ఆవిష్కరించి , పలు వాహనాలకు అతికించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ దొంగల రాములు, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, రాచమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, నిమ్మిశెట్టి సంపత్, పోతునూరి రాజు, వడ్లకొండ రాజేందర్, బొజ్జ సాయి ప్రకాష్, గుండ్ల రాజు, తోట అనిల్, తిరుపతి, పొద్దుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ అద్భుతం







**-ప్రధానికి కరీంనగర్ ప్రజలంతా రుణపడి ఉంటారు**
**-త్వరలోనే జమ్మికుంట స్టేషన్ ను ఆధునీకరించబోతున్నాం**
**-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**
**-కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన కేంద్ర మంత్రి**
**-21 నెలల్లో పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు**

**( కరీంనగర్, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆధునీకరణలో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ప్రజలంతా ప్రధానికి రుణపడి ఉంటారని చెప్పారు. 10 ఏళ్ల క్రితం రైల్వే స్టేషన్ల దుస్థితి ఎట్లుందో అందరికీ తెలుసునని, ప్రస్తుతం రైల్వే స్టేషన్ల రూపురేఖలే మారిపోతున్నాయని వ్యాఖ్యానించారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలోని కరీంనగర్, బేగంపేట, వరంగల్ రైల్వే స్టేషన్లతోపాటు దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఆధునీకరణ పనులను, స్టేషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ మొత్తం కలియతిరిగారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్, పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తోపాటు స్థానిక రైల్వే అధికారులు, నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... 'అమ్రుత్ భారత్" పథకం కింద దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా 1350 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తున్నాం. మన తెలంగాణలో 2 వేల కోట్లతో 40 రైల్వే రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నయ్. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభించబోతున్నారు. తెలంగాణలో 3 రైల్వే స్టేషన్లు (బేగంపేట, వరంగల్, కరీంనగర్) ఉంటే అందులో మన కరీంనగర్ ఉండటం సంతోషంగా ఉంది. కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారింది. కరీంనగర్ ప్రజలు మోదీకి రుణపడి ఉంటారు. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా ఆధునీకరించబోతున్నారు. తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా కొనసాగుతున్నాయి. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రారంభించబోతున్నాం అన్నారు.

# అడవిబిడ్డలకు పోడు హక్కులు కల్పించాం: కేఎల్ఆర్

**-ఇందిరా సౌరగిరి - జలవికాసంతో ఎస్టీలకు ఆదాయం**
**-వందశాతం సబ్సిడీతో సాగు యోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహం**



**మహేశ్వరం,మే19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములు అంటే కొండలు, గుట్టలే అనుకుంటాం... కానీ సాగు భూములుగా మార్చి సౌర కాంతులు వెదజల్లేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. 2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు 6 లక్షల ఎకరాలకు పోడుపట్టాలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రూ. 12.600 కోట్లతో సౌర విద్యుత్తు, సాగునీరు 5ఏళ్లలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.సౌర యూనిట్స్, బోర్ వెల్ యూజర్స్ గ్రూపుతో డ్రిప్ ఇరిగేషన్, ఉద్యానవన పంటలు, భూగర్భ సర్వే, బోరుబావుల తవ్వకం, విత్తనాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా భూ అభివృద్ధి పనులతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని గిరిజన సంక్షేమ శాఖ చూస్తోందని లక్ష్మారెడ్డి అన్నారు.
ఈనెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీలను గుర్తించి జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోర్లు, సోలార్ పంపు సెట్స్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసిందని కిచ్చెన్న తెలిపారు.ఈరోజు నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర సౌర గరి జల వికాస పథకం ప్రారంభించడం మరోసారి ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైందన్నారు కేఎల్ఆర్.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెరవేరతున్న పేదోడి సొంత ఇంటి కల

**– కప్పాటి పాండురంగా రెడ్డి**



**మహేశ్వరం,మే19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొని కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల నుండి మహేశ్వరం నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల మహేశ్వరం నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లళ కందుకూరు మండలం లో మచ్చుక కైనా ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. ఇంతకంటే బిఆర్ఎస్ అసమర్థత ఏముంటుంది అని అన్నారు. మిగులు ఆదాయం వున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి అప్పుల రాష్ట్రంగా మార్చినా కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కృషితో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అన్నారు. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో పేదోళ్ళ సొంత ఇంటి కల నెరవేరుతున్న వేళ ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులతో ఇళ్ళ నిర్మాణపై అవగాహన కల్పించి పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశాం అన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెవులపల్లి కృష్ణ, మలగల విజయ్, కొంతం యుగెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె. వెంకటేష్, నవీన్ గౌడ్, కుమార్,రాజశేఖర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....

# పులిమామిడిలో ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మే19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి చెందిన పులిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ శ్రీ బొడ్రాయి రేణుక ఎల్లమ్మ దేవి, శివ పరివారం, రామ పరివారం, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, జీవ, ధ్వజస్తంభం, దీప స్తంభాల పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిబి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు దేవతల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# భారత సైనికుల త్యాగాలకు కృతజ్ఞతగా, దేశ ఐక్యతకు చాటుగా...

**-రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా "తిరంగా యాత్ర"**

**-నేడు శంషాబాద్‌లో తిరంగా యాత్రకు రంగం సిద్ధం**



**హైదరాబాద్, మే19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పాకిస్తాన్ మద్దతుతో కార్యకలాపాలు నిర్వహించే ఉగ్రవాద సంస్థలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన మెరుపుదాడి దేశ భద్రతకు తిరుగులేని సందేశం వేశారు. శత్రువు గుండెల్లోకి దూసుకెళ్లిన భారత సైనికులు ఉగ్ర స్థావరాలను శతంగా నాశనం చేశారు. ఈ విజయం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంకల్పానికి పునాది అయ్యింది. దేశ రక్షణలో భారత సైనికుల పటిమపై దేశ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మే 20 సోమవారం సాయంత్రం 4:30 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రత్యేకంగా "తిరంగా యాత్ర" నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు ప్రకటించారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు "భారత సైనికుల త్యాగాలను గుర్తిస్తూ, దేశ ఐక్యతకు చాటుగా ఈ తిరంగా యాత్ర జరగనుంది. దేశ భద్రత కోసం ప్రాణాల బలి ఇచ్చిన సైనికుల పట్ల మనకున్న కృతజ్ఞతను ప్రజలంతా వ్యక్తం చేయాలి. యువతలో దేశభక్తిని పెంపొందించే సందర్భం ఇదే. అందరూ ముందుకి వచ్చి ఈ యాత్రలో భాగస్వామ్యమవ్వాలి." బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ, "భారత సైనికుల సాహసాన్ని స్మరించుకొని, దేశ భద్రతకు తమ జీవితాలను అంకితం చేసిన వీరులకు గౌరవం తెలియజేయడం మన బాధ్యత. ఈ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తి భావాన్ని మరింత బలపర్చాలి."జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా పేర్కొన్నారు, "ఈ యాత్ర ప్రతి ఒక్కరిని దేశ సేవకు ప్రేరేపించే గొప్ప కార్యక్రమం. దేశం కోసం త్యాగం ఇచ్చిన వీరులను వదిలేయకూడదు."రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయం,"ప్రజల్లో సామూహిక దేశభక్తిని పెంచే ఈ యాత్రకు యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి. జవాన్ల త్యాగాలను గుర్తిస్తూ మనం ఒక్కటై నిలవాలి."ఈ యాత్రలో ప్రతి వయస్సు ప్రజలు, యువత, మహిళలు దేశభక్తితో కూడి భారత సైనికుల పట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు."దేశం కోసం పోరాడే జవాన్లకు మనం ఒక్క శబ్దంగా, ఒక గొంతుగా నిలబడాలి. ప్రతి పౌరుడి బాధ్యతగా ఈ యాత్రను విజయవంతం చేద్దాం" – అని బీజేపీ నాయకులు సమాఖ్యగా కోరుతున్నారు.

# మహేశ్వరం బిజెపి ఆధ్వర్యంలో "తిరంగా యాత్ర"

**-భారత సైనికుల త్యాగాలకు కృతజ్ఞతగా, తిరంగా యాత్ర**

**- రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ ఆధ్వర్యంలో... శంషాబాద్ లో తిరంగా యాత్ర**



**మహేశ్వరం,మే19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ మాట్లాడుతూ..... మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా రేపు శంషాబాద్ లో జరుగుతున్న తిరంగా యాత్రకు పెద్ద సంఖ్యలో... వచ్చి మన దేశ చరిత్ర చాటి చెప్పే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు పాకిస్తాన్ మద్దతుతో కార్యకలాపాలు నిర్వహించే ఉగ్రవాద సంస్థలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన మెరుపుదాడి దేశ భద్రతకు తిరుగులేని సందేశం వేశారు. శత్రువు గుండెల్లోకి దూసుకెళ్లిన భారత సైనికులు ఉగ్ర స్థావరాలను శతంగా నాశనం చేశారు. ఈ విజయం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంకల్పానికి పునాది అయ్యింది. దేశ రక్షణలో భారత సైనికుల పటిమపై దేశ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మే 20 సోమవారం సాయంత్రం 4:30 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రత్యేకంగా "తిరంగా యాత్ర" నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు ప్రకటించారు.బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ అన్నారు "భారత సైనికుల త్యాగాలను గుర్తిస్తూ, దేశ ఐక్యతకు చాటుగా ఈ తిరంగా యాత్ర జరగనుంది. దేశ భద్రత కోసం ప్రాణాల బలి ఇచ్చిన సైనికుల పట్ల మనకున్న కృతజ్ఞతను ప్రజలంతా వ్యక్తం చేయాలి. యువతలో దేశభక్తిని పెంపొందించే సందర్భం ఇదే. అందరూ ముందుకి వచ్చి ఈ యాత్రలో భాగస్వామ్యమవ్వాలి." బీజేపీ జిల్లానాయకుడు కుండే కుమార్ మాట్లాడుతూ, "భారత సైనికుల సాహసాన్ని స్మరించుకొని, దేశ భద్రతకు తమ జీవితాలను అంకితం చేసిన వీరులకు గౌరవం తెలియజేయడం మన బాధ్యత. ఈ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తి భావాన్ని మరింత బలపర్చాలి."రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ "ఈ యాత్ర ప్రతి ఒక్కరిని దేశ సేవకు ప్రేరేపించే గొప్ప కార్యక్రమం. దేశం కోసం త్యాగం ఇచ్చిన వీరులను వదిలేయకూడదు."రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ అభిప్రాయం,"ప్రజల్లో సామూహిక దేశభక్తిని పెంచే ఈ యాత్రకు యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి. జవాన్ల త్యాగాలను గుర్తిస్తూ మనం ఒక్కటై నిలవాలి."ఈ యాత్రలో ప్రతి వయస్సు ప్రజలు, యువత, మహిళలు దేశభక్తితో కూడి భారత సైనికుల పట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు."దేశం కోసం పోరాడే జవాన్లకు మనం ఒక్క శబ్దంగా, ఒక గొంతుగా నిలబడాలి. ప్రతి పౌరుడి బాధ్యతగా ఈ యాత్రను విజయవంతం చేద్దాం" – అని బీజేపీ నాయకులు సమాఖ్యగా కోరుతున్నారు.

# బీరప్ప పండుగ మహోత్సవంలో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు



**పాన్ గల్,మే19( నీలగిరి ఎక్స్ ప్రెస్):** మండల పరిధిలోని జమ్మాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన కురువ కులస్తుల బీరప్ప పండుగ మహోత్సవంలో భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గ నాయకులు ఎల్లేని సుధాకర్ రావు పాల్గొని బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్ప స్వామి ఆశీస్సులు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని ఈ ఏడాది బాగా వర్షాలు కురిసి పాడిపంటలు మంచిగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్టు తెలిపారు కార్యక్రమం లో ఆయనతోపాటు బిజెపి తాలూకా కో కన్వీనర్ సంగనమౌని అన్వేష్ మండల అధ్యక్షుడు శివరాం యాదవ్ మండల నాయకులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఏసిపి ఎన్.సిహెచ్ రంగస్వామి బదిలీ

**షాద్ నగర్ నూతన ఏసిపిగా లక్ష్మీనారాయణ**



**షాద్ నగర్, మే 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్.సి రంగస్వామి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల లో భాగంగా రంగస్వామి రాష్ట్ర డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు. అదేవిధంగా రంగస్వామి స్థానంలో మహబూబ్ నగర్ సిసిఎస్ విభాగం లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టనున్నారు. రంగస్వామి ఏసీపీగా దాదాపు రెండు సంవత్సరాలకు పైగా పైగా సేవలు అందించారు.

# ఇళ్ల స్థలాలు ఇవ్వండి సారూ....!

**-నీటి ముంపు గ్రామాలు మా మల్లేశ్వరం, వేంకల్**

**-గ్రామంలో విపరీతంగా పెరిగిపోతున్న జనాభా**

**-ఉండడానికి స్థలాలు లేని పరిస్థితి**

**-తక్షణమే గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

**-ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఎక్కడ కట్టాలి...?**

**- ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు లబ్ధిదారులు**



**పెంట్లవెల్లి,మే 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెంట్లవెల్లి మండల పరిధిలోని మల్లేశ్వరం, వేంకల్ గ్రామాలు గత 45 సంవత్సరాల క్రితం శ్రీశైలం బ్యాక్ వాటర్ లో ముంపుకు గురి కావడంతో సమీపంలోని ఎత్తు ప్రాంతంలో గుట్టల మధ్య స్థిర నివాసం ఏర్పరచుకోవడం జరిగిందని ,గ్రామాలలో జనాభా పెరగడం వల్ల ఇళ్ల మధ్య ఇరుకుగా ఏర్పడడంతో గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ,గ్రామంలోని ప్రజలు కొత్తగా ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు స్థలాలు లేకపోవడంతో మల్లేశ్వరం, వేంకల్ గ్రామస్తులు, మహిళలు సోమవారం పెంట్లవెల్లి మండల తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చి గ్రామంలోని అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మండల తహశీల్దార్ వారి విన్నపాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారికి తెలిపారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుగం నరసింహ్మ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగ్యం నరసింహ్మ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ మధుగం బాలరాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ రాముడు యాదవ్, డిష్ రవి, కృష్ణయ్య గౌడ్, రాజ్ కుమార్ యాదవ్, పెద్ద రాజు, కేశ పోగుల శేఖర్, చెట మోని వెంకటస్వామి, వంశి గౌడ్ గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య





**కల్వకుర్తి, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు బాల్రెడ్డి, ఆంజనేయులు, కే. వెంకటేశ్వర్లు, పి. పరశురాములు మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా ఆశయాలే గీటురాయిగా బ్రతికిన కమ్యూనిస్టు వైతాళికుడు పుచ్చలపల్లి సుందరయ్య గారు అని అన్నారు. భూస్వామ్య ధనిక కుటుంబంలో పుట్టి ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నప్పటికీ ప్రజలే తమ పిల్లలుగా భావించి తన వాటాకు వచ్చిన ఆస్తి అంతా పేద ప్రజల కోసం ఖర్చు చేసిన గొప్ప త్యాగశీలి అని అన్నారు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి ఐదు సంవత్సరాలు ప్రపంచ చరిత్ర గాంచిన సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారని అన్నారు తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచారు అని అన్నారు. 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఎంపీగా ఉండి నిరాడంబర జీవితం గడుపుతూ స్వార్థం లేని కులవివక్ష పై ఆర్థిక అసమానతలపై అసెంబ్లీలో పార్లమెంటులో బయటఎనలేని సేవ చేశారని ప్రతిపక్ష నాయకులు గానీ ప్రతి పార్టీ నాయకులందరూ గౌరవించే నాయకుడు సుందరయ్య అన్నారు. ప్రస్తుత రాజకీయాలు డబ్బు మద్యం ప్రభావితం చేస్తూ రాజకీయమంటే సేవ చేయడం కాకుండా దోచుకోవడం దాచుకోవడం అని అన్నట్లుగా సమాజమంతా కలుషిత మైందని దాని బాగుకోసం కొంత అయినా పని చేయడమే సుందరయ్యకి మనం అర్పించే అసలైన నివాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు సిఐటీయూ నాయకులు బాలయ్య, అలివేల, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామార్జున్ యుటిఎఫ్ మండల కార్యదర్శి నెహ్రూప్రసాద్ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కీలక ఆదేశాలు



**రంగారెడ్డి, మే 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ చార్మినార్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘోర అగ్నిప్రమాదం నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'గుల్జార్ హౌస్' భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి, ఒకే కుటుంబానికి చెందిన 17 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా, జిల్లాలో అక్రమ విద్యుత్ కనెక్షన్లను పూర్తిగా తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమ విద్యుత్ కనెక్షన్లను గుర్తించి, వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటిని పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తున్నారా లేదా అనే అంశాన్ని అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ప్రభావవంతమైన ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని, లూజ్ కనెక్షన్లు, వైరింగ్ లోపాలను సమగ్రంగా అధ్యయనం చేసి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఫైర్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కీలక ఆదేశాలు

**రంగారెడ్డి, మే 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా, వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 24, ఇతర శాఖలకు 29, మొత్తం 53 దరఖాస్తులు అందాయి. అనంతరం కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌ను వేగవంతం చేయాలని, ఈ నెల 25 లోపు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.


## సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని వినతి



**కల్వకుర్తి, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని 21 వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ కు మాజీ కౌన్సిలర్ కార్యంగ సైదులు గౌడ్ వినతి పత్రం అందజేశారు ఇందిరా నగర్ కాలనీ బోర్డు నుండి ప్రభుత్వ పెట్రోల్ బంక్ వరకు సీసీ రోడ్డు మంజూరు చేసి,6 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదని వినతి లో పేర్కొన్నారు.త్వరగా సీసీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని కమిషనర్ ను కోరారు. పనులు ప్రారంభం కాకపోతే ఇందిరా నగర్ కాలనీ వాసులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని మాజీ కౌన్సిలర్ తెలిపారు.

## కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు

**పుణ్యస్నానాల కోసం తరలి వస్తున్న భక్తులు**




**కాళేశ్వరం, మే 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు– ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు– చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆదివారం పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణ

**–పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా**





**షాద్ నగర్, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గందేశంకర్ మరియు కోశాధికారి పోలా శశిధర్ , నాగిళ్ళ గోపాల్ గుప్తా,కల్వ మాణిక్యం, నాగిళ్ల భవాని ప్రసాద్ ,శివ కరుణాకర్, వినోద్, అశోక్, ప్రవీణ్,ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఏం సాని శ్రీనివాసులు, ప లభట్ల పాండు రంగం, పెద్ది రామ్మోహన్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ , దండు రామ్మోహన్ గడ్డం నందకిషోర్ దండు శ్రీనివాస్, పలబట్ల శివకుమార్, గడ్డం ఆంజనేయులు చెరుకుపల్లి సురేష్, గుంత సత్యనారాయణ, పెండ్యాల జగదీశ్వర్ ,నవీన్, గజవాడ యశ్వంత్ రాజ్, దండు నవీన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మట్టా వెంకటయ్య గౌడ్




**వంగూరు, మే 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండరెడ్డిపల్లిలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని పటిష్ట పరచాలని వెంకటయ్య గౌడ్ కు ముఖ్యమంత్రి సూచించినట్టు ఆయన తెలిపారు.

## ఆధునిక క్రీడా ప్రాంగణాలతో క్రీడలకు తోడ్పాటు

**బ్యాట్ బాక్స్ నెట్స్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...బిలి**





**కుత్బుల్లాపూర్, మే 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం132 – జీడిమెట్ల డివిజన్ పరిధి వివేకానంద్ కాలనీలో సుబ్బారావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బ్యాట్ బాక్స్ నెట్స్" బాక్స్ క్రికెట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడల ద్వారా శారీరక దృఢత్వం పెంపొందుతుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అధునాతన సౌకర్యాలతో బాక్స్ క్రికెట్ మైదానం ఏర్పాటు ద్వారా క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సమీప కాలనీవాసులు ఈ బాక్స్ క్రికెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నాగేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, యేసు, విజయ్ హరీష్, రాముడు యాదవ్ , నిర్వాహకులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.